**మా శ్రీమతి కాఫీ చాలా బాగా చేస్తుంది. తాగుతూంటే ముక్కు పుటల్లోంచి కాఫీ వాసన ముఖాన్ని కప్పేస్తుంది. ఫిల్టర్‌లో కాఫీ డికాక్షన్‌లో పాలు వేసి, చివర్లో కొంచెం నెస్‌కేఫ్ పౌడర్ వేసి చాలా క్లాస్‌గా చేస్తుంది. నేను ఉదయం బ్రష్ చేసుకోగానే ఒకసారి, మరల టిఫిన్ చేసేలోగా అంటే ఎనిమిదన్నర లోపుగా మరోసారి కాఫీ తాగుతాను.**

అయితే వచ్చిన చిక్కేమిటంటే, ఎప్పుడూ నేను రెండోసారి కాఫీ తాగే సమయానికి ఎవరో ఒకరు రావడం, వాళ్ళతో నేను మాట్లాడుతుంటే, ఆమె గుమ్మం దగ్గరకు వచ్చి కర్టెన్ చాటు నుండి "లోపలకు వచ్చి కాఫీ తాగి వెళ్ళమని సైగ చెయ్యడం" వాళ్ళు ఉండగానే లోపలకు వెళ్ళి నేను గబగబా కాఫీ తాగి వచ్చేయడం జరుగుతూంటుంది. చాలాసార్లు ఆమెతో అన్నాను.

"పోనీ నాకు ఇచ్చే కాఫీలోనే కాసిన్ని పాలు పోసి రెండు చేసి ఇద్దరికీ ఇవ్వవచ్చు కదా! అలా వాళ్ళని వీధి గదిలో వదిలేసి నేను లోపలకి వచ్చి రహస్యంగా కాఫీ తాగాల్సిన అగత్యం ఏమిటి?" అని.

అందుకు ఆమె "చాల్లెండి చోద్యం. ఇలా ఒక రోజు ఇచ్చామంటే రోజు వచ్చి కూర్చుంటాడు. మరో పావుశేరు పాలు వాడికి ఎక్కువపెట్టాల్సి వస్తుంది. లోపలకు వచ్చి తాగు తూండండి. అంతే" అంటూ నన్ను సున్నితంగా మందలి స్తుంటుంది.

ఆవేళ నేను పేపరు చూసుకుంటున్నాను. నక్సలైట్లు ముఖ్యమంత్రిగార్ని దుమ్మెత్తిపోస్తుంటే, ఆయనేమో వాళ్ళను తరిమికొట్టండి అని ప్రజలకు సందేశం ఇవ్వడం, నక్సలైట్లు వాళ్ళ సమాచారం పోలీసులకు చెపుతున్నారనే అనుమానంతో ప్రజలను చంపడం, ఏముందీ పేపరంతా ఇవే వార్తలు.

నేను రెండోసారి కాఫీ తాగే సమయం.

"ఏమండోయ్ బావున్నారా?" అంటూ ఎవరో వచ్చారు.

అతనెవరో తెలియదు. ఎప్పుడూ చూసిన గుర్తు లేదు. ఖద్దరు పంచె. లాల్చీ, పైన జరీ కండువా, పెద్దమనిషిలా దర్జాగా ఉన్నాడు. నా ఎదురుగా కుర్చీలో కూర్చుండిపోయాడు. ఆయన ఎవరో తెలియక అయోమయంగా చూస్తున్న నన్ను చూస్తూ –

"నన్ను గుర్తు పట్టలేదటండీ, మీ అబ్బాయి పెళ్ళిలో




# చిలకలు ఎగిరి పోయాయి

– కె.బి.కృష్ణ